శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఉదయగిరి నారాయణ మృతిపై సుదీర్ఘ విచారణ



**నెల్లూరురూరల్, ఆగష్టు6 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం కందమూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఉదయగిరి నారాయణ మృతికి సంబంధించి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అనిల్‌కుమార్‌బాబు శనివారం సుధీర్ఘ విచారణ జరిపారు. కందమూరు గ్రామానికి విచ్చేసిన ఆయన నారాయణ ఇంటికి వెళ్ళి బాధితురాలు పద్మ తదితర కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత గోప్యంగా సుధీర్ఘంగా విచారణ చేసిన అనంతరం మరిన్ని వివరాల కోసం పొదలకూరు పోలిస్‌స్టేషన్‌కు వెళ్ళారు. రూరల్ టిడిపి నాయకులు జన్ని రమణయ్య, బద్దెపూడి రవీంద్ర, మాతంగి కృష్ణ తదితరులు ఈసందర్భంగా కమిషన్ సభ్యుని కలసి సమస్య పూరా వ్యవరాలను వివరించారు. ఈమేరకు వినతిపత్రాన్ని అందజేశారు.

## నారాయణ హత్యకేసు విచారించిన డాక్టర్ సునీల్‌కుమార్



**పొదలకూరు ఆగష్టు 6 ప్రభాతవార్త** ఇటీవల జిల్లాలోని నెల్లూరు రూరల్ మండలం కందమూరు గ్రామానికి చెందిన ఉదయగిరి నారాయణ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో పోలీసులపై పలు ఆరోపణలు వెలువెత్తాయి .దీంతో జాతీయ షెద్యుల కులాల కమీషనరేట్‌కి ఫిర్యాదులు అందింది.ఈ నేపద్యంలో డైరక్టర్ విచారణ చేపట్టారు.ఈ మేరకుజిల్లా ఎస్పి విజయరావు,జాయింట్ కలెక్టర్ కుర్మానాద్‌తో కలిసి డైరక్టర్ సునీల్‌కుమార్ శనివారం పొదలకూరు పోలీస్‌స్టేషన్‌కు సందర్శించారు. స్టేషన్‌లో నారాయణ మృతి విషయమై ఎస్ఐ కరిముల్లాసిఐ సంఘమేశ్వరరావుని విడివిడిగా విచారించారు. పొదలకూరు పోలీస్‌స్టేషన్‌కు జాతీయ కమీషన్ డైరక్టర్ వచ్చాడనే విషయం తెలియడంతో స్ధానిక పొదలకూరు టిడిపి మండల నాయకుడు తలచిరు మస్తాన్‌బాబు ఆయనను కలిసి ఎస్ఐ దురుసుగా వ్యవహారిస్తున్నారని అక్రమ కేసులు,అరెస్టులు ఇష్టానుసారంగా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.నెల్లూరు రూరల్ మండలం కందమూరు గ్రామంలో జాతీయ కమీషనర్ డైరక్టర్ సునీల్‌కుమార్ మృతి చెందిన నారాయణ భార్యను కలిసి మృతికి సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## విద్యుత్ బకాయిల వసూళ్ళను వేగవంతం చేయాలి

-సెప్టెంబర్ 10వరకు వన్ టైం సెటిల్‌మెంట్ పథకం

-సబ్‌స్టేషన్‌ల పరిధిలో నష్టాలను అధికమించేందుకు చర్యలు

-ట్రాన్స్‌కో టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు



**నెల్లూరు ఆగష్టు 6 ప్రభాతవార్త-హరనాధపురం** జిల్లాలో గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లు, నీటిపారుదల శాఖ, వివిధ ప్రభుత్వసంస్థలకు సంబందిచిన విద్యుత్ బకాయిలను ఎలాంటి సర్ చార్జీలు లేకుండా వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా చెల్లించుకునే సదవకాశాన్ని ఆయా సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ దక్షణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) డైరెక్టర్ టెక్నికల్ సుబ్బరాజు కోరారు. శనివారం నెల్లూరు దర్గామిట్టలోని విధ్యుత్ భవన్‌నందుగల స్కాడా సెంటర్‌లో జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ కాం ద్ర విజయకుమార్‌రెడ్డితో కలిసి ఆయన రూరల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా విద్యుత్ బకాయిలకు సంబందించిన బకాయిల వసూళ్ళను వేగవంతం చెయ్యాలన్నారు. ప్రభుత్వ సంస్ధలకు ఎలాంటి సర్‌చార్జ్ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ పథకం ద్వారా చెల్లించుకునే అవకాశాన్ని సంస్ధ కల్పిందని, సెప్టెంబర్ 10వ తేది వరకు పథకం అమలులో ఉంటుందన్నారు. ప్రతి కార్యాలయానికి ఎంత సర్‌చార్జ్ తగ్గుతుందో వివరించి బిల్లులు చెల్లించే విధంగా ప్రణాలికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏడువేల మంది జూనియర్ లైన్‌మెన్‌లను అందించడమే కాకుండా వారికి వేతన స్కేలును జులై 1నుండి రెగ్యులర్ చెయ్యడం అభినందించదగ్గ విషయమన్నారు. సబ్‌స్టేషన్‌ల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్‌లను ఎప్పటికప్పుడు సరిచూచుకోవాలని, ఫెల్యూర్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అవసరమయిన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎల్‌సిలు తీసుకున్న సమయ ంలో సిబ్బంది కచ్చితంగా లైన్‌ను ఒక్కసారి సరిచూసుకోవాలన్నారు. ఈసమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, సునీల్, దొరస్వామిరెడ్డి, ఏఈలు, జేఈలు పాల్గొన్నారు.

**రూరల్ సబ్‌స్టేషన్‌లను తనిఖీ చేసిన ట్రాన్స్‌కో డైరెక్టర్**

రూరల్ డివిజన్ పరిధిలోని సబ్‌స్టేషన్‌లో ఏపిఎస్‌పిడిసిఎల్ టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు శనివారం తనిఖీలు నిర్వహించారు. రెండు ఎంయుల సామర్ధ్యం గల ట్రాన్స్‌ఫార్మలను పరిశీలించిన ఆయన సబ్‌స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సబ్‌స్టేషన్‌లో ఎర్తింగ్ సరిగా ఉందోలేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. పిటిలు, సిటిలు బ్రేకర్స్, చార్జర్‌లలో లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్‌స్టేషన్ రికార్డులను క్షుణంగా పరిశీలించిన ఆయన సబ్‌స్టేషన్‌లో మొక్కలు నాటి సిబ్బందికి పరిశరాలను శుబ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ సబ్‌స్టేషన్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## భారాషాహిద్ దర్గాను సందర్శించిన విద్యుత్‌శాఖ ఎస్ఈ

**నెల్లూరుటౌన్,ఆగస్టు 6 ప్రభాతవార్త**



రొట్టెల పండుగ సందర్భంగా విద్యుత సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ దక్షణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్ధ జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ కా ంద్ర విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం దర్గాను సందర్శంచిన ఆయన విద్యుత్ సరఫరాకు సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రొట్టెల పండుగను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరాను అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందనారు. దర్గా ప్రాంగణంలో తొమ్మిది అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను, అత్యవసర సమయంలో వినియోగించేందుకు మరో డిపార్ట్‌మెంటల్ జనరేటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 2000 సామర్ జ్యంతో నిరంతర విద్యుత్‌ను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఐదు రోజులపాటు తమ సిబ్బందిని మూడు షిప్టు డ్యూటీలు వేసి నలుగురు పర్యవేక్షణాదికారులను నియమించామన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ఏ.సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్‌కె.అల్తాఫ్, ఏఈ ఐ.లక్ష్మీనారాయణ తదితరులు ఎస్‌ఈతోపాటు ఉన్నారు.

## 20లోగా దరఖాస్తు చేసుకోండి

**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** డీఎంహెచ్‌ఓ, డిసిహెచ్, జీజీహెచ్ పరిధిలోని పలు ఖాళీల ధరఖాస్తుల కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసున్నామని గతంలో ధరఖాస్తు ఆఖరు తారీఖు ఈనెల 12ను మరలా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 20 తారీఖు వరకు పొడిగించడం జరిగిందని, అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఈ నెల 20 తేదీ, సాయంత్రం 5గంటలలోగా ధరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ ఎం.పెంచలయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంటు అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవచ్చని తెలిపారు: 20వ తేదీలోగా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో అందించాలని ఆయన కోరారు.

# భక్తి విశ్వాసాలకు నెలవు బారాషాహీద్ దర్గా

**నెల్లూరుటౌన్,ఆగస్టు 6 ప్రభాతవార్త** భక్తి విశ్వాసాలకు నెలవుగా నెల్లూరు బారా సాహెబ్ దర్గా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని,రెండు సంవత్సరాల విరామం తరువాత రొట్టెల పండుగ జరుపుకోవడం ఆనందనీయమని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరులోని బారా సాహెబ్ దర్గా రొట్టెల పండుగకు ఏర్పాట్లను శనివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించి అధికారులతో సమీక్ష జరిపారు.బారా సాహెబ్ దర్గాను సందర్శించి పెద్దల ఆశీర్వాదం అందుకున్నారు.ఈసంధర్భంగా నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్ మంత్రికి సంప్రాయ పగడి(తలపాగా)చుట్టారు.ఆగస్టు 9 నుండి 13వరకు జరిగే రొట్టెల పండుగకు వివిధ జిల్లాల నుండి లక్షలాది మంది ప్రజలు భక్తి విశ్వాలతో హాజరవుతారని,అందుకు తగ్గట్టుగా సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు కావాలసిన అన్ని సౌకర్యాలు కల్పించవలసిందిగా అధికారులకు మంత్రి కాకాణి సూచించారు.రొటెట్టల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి,సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి



జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మంత్రి కాకాణి శాఖల వారీగా సమీక్షిస్తూ,శానిటేషన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దర్గా ప్రాంతంలో నిరంతరం తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలన్నారు.తాగునీరు లభించే ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.లక్షలాది మంది ప్రజలు హాజరవుతున్నందున రాత్రి వేళల్లో పగలు అనిపించేవిధంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.స్వర్ణాల చెరువు ఘాట్‌ల వద్ద బారికేడుల సరిపడ ఏర్పాటు చేసి పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.సీసీ కెమోరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు సూచించారు.రెస్క్యూ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.దర్గా ప్రాంతంలో నెల్లూరు నగరంలో పండుగ రోజుల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.104,108 వాహనాలతో పాటు డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.స్వర్ణాల చెరువులో నీరు సమృద్ధిగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులకకు ఆదేశించారు.5రోజులు జరిగే పండుగలో లోపాలు తలెత్తితే వెంటనే సరిచేసుకునే యంత్రాంగం సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఏర్పాట్లలో ఎటువంటి అలసత్వాన్ని సహించేదిలేదని,అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.ఈసమావేశంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కోవిడ్‌తో గత రెండు సంవత్సరాలుగా రొటెట్టల పండుగను నిర్వహించుకోలేకపోయామని,లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు బ్రహ్మాండమైన సౌకర్యాలు కల్పించి,వారు సంతృప్తిగా వెనుదిరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే 80శాతం పనులు పూర్తయ్యాయని,మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ సహకారం అందిస్తున్నారని,అధేవిధంగా అధికారులు కూడా తమ వంతు సహకారం అందిస్తూ పనులు పూర్తి చేస్తున్నారని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత,మేయర్ స్రవంతి జయవర్ధన్,ఏఎస్‌పి చౌడేశ్వరీ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కనకదుర్గా భవాని,స్థానిక కార్పోరేటర్ వాసంతి,వక్‌బోర్డు జిల్లా ఇన్స్పెక్టర షేక్.అహమ్మద్‌భాషా, అధికారులు పాల్గొన్నారు.

# రూరల్ అభివృద్ధికి రూ.2.8కోట్ల జడ్పీనిధులు

**నెల్లూరురూరల్, ఆగష్టు6 ప్రభాతవార్త** రూరల్ మండల అభివృద్ధికి రూ.2.8కోట్ల 15వ ఆర్ధికసంఘ నిధులను మంజూరు చేశామని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. శనివారం నగరంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం, ఆజాదీకా అమృత్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ, రూరల్ మండలంలో తాను పర్యటించిన సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. దేవరపాళెం, కొమ్మరపూడి గ్రామాల్లో తాగునీటి పథకాలకు రూ.12లక్షలు, కొండ్లపూడిలో లక్ష



వ్యయంతో బోరు నిర్మాణం, రూ.75వేలతో పొట్టేపాళెం అంతర్గత రహదారులు, కొత్తవెల్లంటి కొత్తవెల్లంటిలో సిసిరోడ్డు, రూ.14లక్షలతో సామాజిక భవనానికి రూ.16లక్షలు, సౌత్‌మోపూరులో రూ.10లక్షల సిసిరోడ్లు, రూ.5లక్షలతో స్మశాన ప్రహరీ, ఉప్పుటూరు, కందమూరుల్లో రూ.8, రూ.12లక్షలతో సిసిరోడ్లు తదితర పనులు మంజూరు చేశామన్నారు. గ్రామాల్లో సమస్యలు తనదృష్టికి తీసుకువస్తే జిల్లాపరిషత్ ద్వారా పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పలు సమస్యలపై సమావేశంలో సమీక్షించారు. ఎంపిపి బూడిద విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశంలో మండల ఉపాధ్యక్షులు పల్లంరెడ్డి రవీంద్రరెడ్డి, ఎంపిడిఓ వసుమతి తదితర వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

**చేజర్ల,ఆగస్ట్6,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం 100మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆదూరుపల్లి ఉన్నతపాఠశాల , బాలయోగి గురుకులం , ఆదూరుపల్లి మెయిన్, గిరిజన కాలనీ పాఠశాలల విద్యార్థులతో ఈ ర్యాలీ జరిగింది. స్వతంత్ర పోరాటంలో అశువులుబాసిన ఎందరో త్యాగమూర్తులను స్మరించుకోవడంతోపాటు ప్రాచుర్యం లోకి రానివారిని స్మరించుకోవడం కోసం ఆజాదిక అమృత్ మహోత్సవ్‌కార్యక్రమాన్ని రూపొందించింది. గ్రామంలోని అన్ని వీధుల గుండా నిర్వహించిన ఈ ర్యాలీ బాగా ఆకట్టుకుంది. జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి మాట్లాడుతూ నేటికాలంలో చాలా మంది విద్యార్థులకు జాతీయ నేతలంటేనే తెలియకుండా పోవడం దారుణంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారన్నారు. అలాంటి నేతల గురించి తెలుసుకునేందుకు ప్రతి రోజూ పాఠశాలల్లో వివిధరకాల కార్యక్రమాలను చేపట్టాలన్నారు.వ్యాసరచన, వక్తృత్వ , క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలన్నారు. జాతీయ నేతలను స్మరించుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశమన్నారు. పాఠశాలల్లో వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా



విద్యార్థులు వివిధరకాల జాతీయ నాయకుల వేషధారణలతో ర్యాలీ లో పాల్గొన్నారు. వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడుగుంట శేషగిరిరావ్, బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ శైలజ, ఆదూరుపల్లి మెయిన్ , గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిలుకోటి లక్ష్మీరాజ్యం, మామిడాల వెంకటరావ్, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు .

## మాలకొండ ఆదాయం రూ.8.6లక్షలు

**వలేటివారిపాలెం ఆగస్టు 6, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు.తద్వారా సా ్వమివారికి రూ.8,56,618ల మేర ఆదాయం సమకూరింది. ఆలయఅర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.9,250లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.21,400లు, వివాహాల నిర్వహణ వలన రూ.10,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.61,725లు, వాహనపూజల వలన రూ.4,900లు, ప్రత్యేకదర్శనం రూ.2,58,900లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.640లు, రూముల అద్దెలు రూ.28,960లు, కవర్లు అమ్మకం వలన రూ.9,750లు, అన్నదానం నిమిత్తం రూ.2,38,037లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,95,840లు విరాళాలు 16,216లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.భక్తుల దర్శన ఏర్పాట్లును ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# స్వాతంత్ర సమరయోధుల జీవితచరిత్రలు తెలుసుకోవాలి

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త** భారత స్వాతంత్ర్య సమరంలో అసువులు భాసిన మహనీయుల జీవితచరిత్రను..దేశ స్వాతంత్ర్య ఉద్యమఘట్టాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ-సమాచార పౌరసంబంధాలశాఖ నెల్లూరులోని శ్రీవెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా ఏర్పాటుచేసిన ఫోటో చిత్రప్రదర్శను శనివారం మంత్రి ప్రారంభించారు. దేశంలోని, రాష్ట్రంలోని స్వాతంత్ర పోరాట ఘట్టాలు-స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర-జాతీయ పతాకం రూపకల్పన-జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల వివరాలు-పురాతన, చారిత్రక కట్టడాలు తదితర అంశాలపై ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను మంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన మీడియాతో



మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో 15 రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధులను, త్యాగధనులను గుర్తుచేస్తూ విద్యాశాఖ-సమాచార పౌరసంబంధాలశాఖ జిల్లాస్థాయిలో కస్తూర్బా కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన ఫోటోప్రదర్శను భావిభారత పౌరులయిన విద్యార్థులు తిలకించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో బాగంగా స్వాతంత్ర్య మహోద్యమ క్రమాన్ని కళ్ళకు కట్టేలా ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. జిల్లాకు సంబంధించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల శిలాఫలకాలను వారి స్వగ్రామాలలోని పాఠశాలల్లో ఏర్పాటుచేయాలన్న ఆయన మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో జిల్లాకు పలుమార్లు రావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ ప్రసన్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లీమ్ సంచారజాతుల వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ సయ్యద్ ఆసీఫా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బొందిలి వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ వెంకటనారాయణ ముదిరాజ్, ఔట్‌సోర్సింగ్ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ సదాని, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



**కందుకూరు టౌన్, ఆగస్టు6, ప్రభాతవార్త:** పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వైద్యులకు సూచించారు. శనివారం స్థానిక ఏరియా వైద్యశాలలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన చైర్మన్ హోదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన సూపరిండెంట్‌కు సూచించారు. అదే విధంగా ఆసుపత్రిలో క్యాంటిన్ నిర్వహించే అంశంపై కూడా దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవం




**కందుకూరు టౌన్, ఆగస్టు6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం, హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి 6నుంచి 12వరకు నిర్వహిస్తున్న హర్‌గర్‌తిరంగా వారోత్సవాలలో భాగంగా శనివారం ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ విజయ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకుచట్టాల గురించి, ఆజాదీ అమృత్, జాతీయపతాకం గొప్పతనాన్ని గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజిపి కె. హరికోటేశ్వరరావు, న్యాయవాది సిహెచ్. మురళి, చైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు, పాఠశాల డైరెక్టర్ బాలభాస్కర్, కళాశాల డైరెక్టర్ బి. నరేంద్ర, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రామారావు, మల్లికార్జున, ప్రైమరీ ఇన్‌చార్జి సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి గడపలో మహీంద్రునికి ఆత్మీయ స్వాగతం



**ఉలవపాడు, ఆగస్టు6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉలవపాడులోని సచివాలయం-2 పరిధిలో శనివారం జరిగింది. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి ప్రతి గడపలో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని ఎమ్మెల్యే ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపారు. రాజుపాలెంలో డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా వెంటనే రూ. 5లక్షలకు పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో చెంచమ్మ, తహశీల్దార్ మహ్మద్ హుస్సేన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నాయబ్ రసూల్, పిఆర్ఏఈ కోటేశ్వరరావు, ఎస్సై త్యాగరాజు, సర్పంచ్ నాగలక్ష్మీ, వైసీపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాల సింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, టౌన్‌పార్టీ అధ్యక్షుడు వెంకట కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కోటిలింగం, సుబ్బా రెడ్డి, బ్రహ్మయ్య, ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వైసీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ సిటిజన్ల సర్వసభ్య సమావేశం

**ఉలవపాడు, ఆగస్టు6, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉలవపాడులో తెలుగుదేశం పార్టీ సీనియర్ సిటిజన్ల సర్వసభ్య సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్‌నాలుగవ కుమార్తె ఉమామహేశ్వరి మృతికి నివాళ్ళు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వైయస్సార్‌సీపి హయాంలో అధిక ధరలు, పెట్రోల్, డీజల్, నిత్యావసర ధరలు ఎంపి గోరంట్ల మాధవ వికృత పనులను ప్రజలకు తెలియజేయాలని తీర్మానించి మరికొందరు సీనియర్ సిటిజన్లను కార్యవర్గంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ల అధ్యక్షుడు దామచర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కారుమంచి పెనుకొండయ్య తదితరులుపాల్గొన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



**కొడవలూరు ఆగస్టు 6 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం, వారి ఆదర్శ భావాలను, సేవాగుణాలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యత అని ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అజాది కా అమృత్ మహోత్సవాలలో భాగంగా శనివారం కొడవలూరు మండలం కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల నందు 100 అడుగుల జాతీయ జెండాను, ఆ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాఠశాల నుండి మండల కేంద్రం కూడలి వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల 1వ తేది నుండి ప్రతి రోజు ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించాలి అన్నారు. అందులో భాగంగా ఈ రోజు జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలు 100అడుగుల జెండాతో ర్యాలీ నిర్వహించారు అని తెలిపారు. అంతేకాక ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి నాగరాజు, కొడలవలూరు గ్రామ కార్యదర్శి రాధక్రిష్ణ, సచివాలయం సిబ్బంది, పాఠశాలప్రధానోఉపాధ్యాయరాలు, ఉపాధ్యాయులు, క్రిడా ఉపాధ్యాయుడు, పాథశాల సిబ్బంది, విద్యార్ధు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఇల్లు లేని లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇళ్ల నిర్మాణం వేదవంతం అయ్యేలా లబ్దిదారులు సహకరించాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ జగనన్న కాలనీలో శనివారం ఆయన పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు తమవంతు సహకారం అందించాలన్నారు. అనంతరం ఆయన గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## లేగుంటపాడులో జగనన్న భూసర్వే పూర్తి



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీకి సంబంధించి జగనన్న భూహక్కు-భూసర్వే పూర్తి నివేదిక పూర్తి చేయడం జరిగిందని డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ తెలిపారు. లేగుంటపాడులోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ సర్వేకు సంబంధించి రైతులతో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ పంచాయతీకి సంబంధించి రైతులకు త్వరలో నూతన పాస్ పుస్తకాలు కూఆ అందించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులు పలు విషయాలు గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, రమణయ్య, గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

## ప్రజలు పంచాయతీకి సహకరించాలి



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ విజయమ్మ తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు ఏసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు ఉన్నారు.

## ఆమాద్మీపార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ఆమాద్మీ పార్టీలోని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆపార్టీ రాష్ట్ర కన్వీనర్ వీరవరప్రసాద్ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ఆమాద్మీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి వీరవరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యంగా పార్టీలో యువత పెద్ద ఎత్తున ఆమాద్మీపార్టీలో చేరడం సంతోషకరమన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్దంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నెల్లూరు పట్టణ సీనియర్ నాయకులు షేక్. ఉస్మాన్, బందుల రమేష్, ధరణి, గుర్రంకొండ సర్దార్, మల్లిఖార్జున్, ఫీరోజ్, మహిళా నాయకురాలు శ్రీగౌరి తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు పెన్షన్లు పంపిణీపై ఫిర్యాదు

**వింజమూరు, ఆగస్ట్6, ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరం పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాళెంలో అనర్హులు పెన్షన్ పొందుతున్నారని వారిని విచారించి చర్యలు తీసుకోవాలని ఎబివిపి నగర కార్యదర్శి రాంబాబు కోరారు .శనివారం వింజమూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. వెంకటాద్రిపాళెంలో నివసిస్తున్న లేట్ వెంకటలావణ్య, మల్లె హజరత్తయ్య, బత్తల ఆనంద్, బత్తల అహల్య, పల్లాపు వెంకటేశ్వర్లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వికలాంగుల సర్టిఫికేట్లను జతపరచి పెన్షన్ పొందుతున్నారని వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామవాలంటీర్ వల్లెపు కృష్ణయ్య అనర్హులు పెన్షన్లు పొందేందుకు సహకరిస్తున్నాడని కావున అధికారులను తప్పుదోవపట్టిస్తున్న వాలంటీర్‌ను తొలగించాలని ఆయన కోరారు.

## మండల కేంద్రంలో మొహరం వేడుకలు

**మర్రిపాడు, ఆగస్ట్6, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలో ముసి ం సోదరులు మొహరం పండుగను (పీర్లపండుగ)ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా , మేళతాళాల మధ్య చేశారు. ఈ పండుగ హిందూముస్లింల ఐక్యతకు ఒక నిదర్శనమని ముస్లిం పెద్దలు అన్నారు. ముస్లిం సోదరులకు మొహరం నెల సంవత్సరంలో మొదటిది . త్యాగవీరులకు గుర్తింపుగా ఈ పండుగను చేసుకుంటారని ముస్లిం పెద్దలు తెలిపారు. వీధివీధిన తిరుగుతూ భక్తులకు దర్శనమిస్తూ భక్తులు తమ కోరికలు తీర్చాలని అల్లాను వేడుకుంటారు. హిందూముస్లింలు ఈ పండగను కలిసి కట్టుగా జరుపుకుంటారు. ఈకార్యక్రమంలో మత పెద్దలు , హిందూముస్లిం సోదరులు భక్తులు పాల్గొని ఈ పండగను ఉత్సాహంగా , ఉల్లాసంగా ఆనందంగా జరుపుకుంటారు.

## గాంధీ ఆశ్రమాన్ని సందర్శించిన చాత్రోఉపాధ్యాయులు



**ఇందుకూరుపేట ఆగష్టు 6 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని ప్రభుత్వ డైట్ కళాశాల నందు అజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అద్యాపకులు చాత్రోపాధ్యాయులు స్థానికంగా ఉన్న పినాకిని గాంధీ ఆశ్రమాన్ని సందర్శించినట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపన్యాసకులు చా త్రోపాధ్యాయులు బోధనేతర సిబ్బంది గాంధీ చిత్రపటాలను అద్యాయనం చేశారు. ఆశ్రమ మేనేజర్ మనోజ్ గాంధీ జీవిత విశేషాల గురించి చాత్రోపాధ్యాయలకు వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల గణితోపాధ్యాయులు డాక్టర్ ఆర్ బాలాజీరావు, వ్యాయామాద్యాపకులు బి దశరదరామిరెడ్డి, ఎన్ బోయదాసు, డి ఓబులేషు, కె విజయ్‌చంద్ర, ఎన్ నరసింహమూర్తి, పి సోమేశ్వర్, పి అల్తాప్ ఎస్‌కె రఫీ అహ్మద్, శివ, విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

## గోగులపల్లిలో తల్లిపాల వారోత్సవాలు



**అల్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని పడమరగోగులపల్లిలోని చింతచెట్టు కాలనీ వద్ద వున్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ ఆట తిరుమల మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంటి బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేయోస్కరమని తెలిపారు. తల్లిపాల వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## భూఆక్రమణలలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వాటాలు




**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు దోపిడీ చేస్తున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహించడం దారుణమని వామపక్ష పార్టీల నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ భూకబ్జాలలో రెవెన్యూ, మున్సిపల్ అధాకారులకు వాటాలు వుండబట్టే మౌనం వహిస్తున్నారని ఆరోపించారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ కావలి డివిజన్ కార్యదర్శి డేగా సత్యనారాయణలు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పేదవాడికి సెంటు భూమి ఇస్తుందన్నారు. అయితే కావలిలో యథేచ్ఛగా ఆక్రమించుకున్న వాడికి 20 ఎకరాల భూమిని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అప్పనంగా కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. కావలి పట్టణ నడిబొడ్డున ఆనుకొని వున్న మందాటి చెరువును ఆనుకొని వున్న పోరంబోకు స్థలాన్ని కబ్జా చేసి కోట్ల రూపాయలతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మందాటి చెరువు, దాని పోరంబోకు స్థలాన్ని కబ్జా కోరల నుంచి కాపాడాలని కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ బి. శివారెడ్డిల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. ఆ ప్రాంతంలో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నా, ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండికొడ్తున్నా అధికారులు మాత్రం మా వాటా మాకు ఇస్తే చాలు అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్నారు. బ్రిటీష్ కాలం నుంచే చెరువుల పక్కన పదుల సంఖ్యలో ఖాళీ స్థలాలు వదలడం జరిగిందన్నారు. వాగులు వచ్చినా, పశువుల మేతకు, ప్రజా అవసరాల కోసం స్థలాలు వదలడం జరుగుతుందన్నారు. అయితే ఆ స్థలాలను ఆక్రమించి భవనాలు నిర్మిస్తుంటే అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు సంబంధం లేనట్లుగా నటించడం వారి అవినీతికి పరాకాష్ట అన్నారు. మున్సిపల్ పరిధిలో చిన్న బంకు పెట్టుకోవాలంటే పర్మిషన్ వుందా అని ప్రశ్నించే మున్సిపల్ కమిషనర్ బి. శివారెడ్డి కోట్ల రూపాయలతో నిర్మాణాలు చేపడుతుంటే మౌనం వహించడం దేనికి సంకేతమని వారు ప్రశ్నించారు. ఆ భూముల వివరాలు అధికారులు బహిరంగపర్చాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రజా ఆస్తులు కాపాడటం ఆయన కర్తవ్యమన్నారు. మున్సిపాల్టీ పరిధిలో నుడా అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. కాలువలు, వంకలు ఆక్రమించుకొని లేఅవుట్లు వేస్తున్నా ఆయన పట్టించుకోవడం లేదన్నారు. అధికార పార్టీ అండదండలతో భూకబ్జాలకు పాల్పడుతున్నామని బహిరంగంగా వారు చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా మందాటి చెరువు వాస్తవ విస్తీర్ణం, ఏ మేరకు ఆక్రమణలకు గురయ్యాయో వివరాలు అందచేయకపోతే దశల వారీ ఉద్యమాలు చేపట్టి అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తామని వారు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఏసిబి అధికారులు కావలిపై కన్నెయ్యాలి. కావలి పట్టణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు యథేచ్ఛగా ముడుపులు, వాటాలు స్వీకరిస్తుంటే ఏసిబి అధికారులు నిఘా వేసి పట్టుకోకపోవడం ఎంతో బాధాకరమన్నారు. లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ ప్రభుత్వం ఆస్తుల్ని కాపాడకుండా కబ్జాదారులకు వాటాలు తీసుకుంటూ అప్పగిస్తున్న అధికారులపై ఏసిబి దాడులు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు చేవూరు కొండయ్య, పి. బోస్, సిపియం నాయకులు జి. మధుసూదన్‌రావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అద్వి ఫౌండేషన్ సేవ్‌యో అల్టిమేట్ సావియర్ కాంటెస్ట్ క్విజ్



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** అద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ్‌యో అల్టిమేట్ సావియర్ కాంటెస్ట్ క్విజ్ పోటీల్ని నిర్వహిస్తున్నట్లు అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్ తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం క్విజ్ పోస్టర్‌ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 15వ తేది రక్తదానంపై అవగాహన, అందరికి నాణ్యమైన వైద్యం అందించడం ఎలా అనే అంశాలపై అవగాహన కోసం దేశవ్యాప్తంగా సూట్స్ కేర్ నెట్‌వర్క్ వారి సౌజన్యంతో 'సేవ్‌యు వుయ్‌ఆర్ విత్ యూ' ఛారిటబుల్ ట్రస్ట్ కలిసి సేవ్‌యో ది అల్టిమేట్ సావియర్ కాంటెస్ట్ అనే క్విజ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15వ తేది ఆన్‌లైన్‌లో ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా అందరూ పాల్గొనవచ్చునన్నారు. ఈ పోటీల్లోని మొదటి టీము విజేతలకు రెండు లక్షలు, ఫస్ట్ రన్నరప్ టీముకు లక్ష, సెకండ్ రన్నరప్ టీముకు 50 వేలు, థర్డ్ రన్నరప్ టీముకు 25 వేలు, వ్యక్తిగతంగా ఉత్తమ ప్రదర్శన కనపర్చిన వారికి 25 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. 9110743341, 8500042888 ఫోన్ నెంబర్లను సంప్రదించి సమాచారం కోరవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో అద్వి ఫౌండేషన్ సభ్యులు విజయ్, షఫీ, యజ్ఞాని, నాగ దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐపై అసత్యప్రచారాలు మానుకోవాలి



**ముత్తుకూరు, ఆగస్టు6, ప్రభాతవార్త:** మండలంలోని పంటపాళెం పంచాయతీలో గురువారం మురళీకృష్ణ చనిపోయిన విషయం విధితమే శనివారం మృతుని బంధువులు కృష్ణపట్నం సర్కిల్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో విలేఖర్లతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెటిల్‌మెంట్ చేయాల్సిన అవసరం పోలీస్‌శాఖ అదికారులకు లేదని అసత్యాలు పోలీసు శాఖపై మాట్లాడడం మంచిది కాదన్నారు. మృతుడు కుటుంభం పేదకుటుంభమని ఆకుంటుంబాన్ని ఆదుకోవాల్సిన భాధ్యత ఉండవలసిన వ్యక్తులే పోలీసు శాఖపై బురద చల్లడం మంచిపద్ధతి కాదన్నారు. యాజమాన్యం చేసిన ఆర్ధిక సాయంతో పోలీసులకు ఎటువంటి ప్రమేయం లేదన్నారు.

## విధినిర్వహణలో ఖచ్చితంగా వుంటాం

**ముత్తుకూరు, ఆగస్టు6, ప్రభాతవార్త:** విదినిర్వహణలో పోలీస్‌శాఖ ఖచ్చితంగా వ్యవహరిస్తుందని దీంట్లో ఎటువంటి అపోహలకు తావులేదని కృష్ణపట్నం సి.ఐ వేమారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సి.ఐ కార్యాలయంలో విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖకు శటిల్‌మెంట్ చేయాల్సిన అవసరం అవసరం లేదన్నారు. పోలీస్‌స్టేషన్ ఎదుట జరిగిన గందరగోళంపై వివరణ ఇచ్చారు. పంటపాలెం గ్రామంలో ట్యాంకర్‌డ్రైవర్ నిర్లక్షం కారణంగానే ఈప్రమాదం జరిగిందన్నారు. విద్యుత్‌లైన్ కూడా నిర్ణీత ఎత్తులోనే వున్నాయని ఆలైన్లు కంపినీకి సంబందం లేదని అవి ఈపూరు గ్రామానికి వెళ్ళే లైన్లని విద్యుత్‌శాఖ అదికారులు తెలిపారన్నారు. అయితే పరిశ్రమల యాజమాన్యం ప్రమేయం లేకుండా ప్రమాదం జరిగిందని దీనిపై కేసునమోదు చేశామన్నారు. అయితే మృతుడు మురళీకృష్ణ పేదవాడు కావడంతో లారీ అషోసియేషన్ పెద్దలు, మృతుని కుటుంభ సభ్యులు కంపిని యాజమాన్యంతో మాట్లాడుకొని ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. కొందరు మృతదేహాన్ని పరిశ్రమల ఎదుట తీసుకెళ్ళి ఆందోళన చేయాలని ప్రయత్నం చేయగా వారిని అదుపు చేసే క్రమంలో జరిగిన సంభాషణను వక్రీకరించి ఎస్.ఐ శివకృష్ణారెడ్డిపై అసత్యప్రచారం చేయడం సరికాదన్నారు. చట్ట పరిధిలోనే పోలీసుశాఖ పనిచేస్తుందని ప్రజలు గమనించాలన్నారు.

## అన్నారెడ్డిపాళెంలో తల్లిపాల వారోత్సవ ర్యాలీ



**సంగం ఆగస్టు 6 ప్రభాతవార్త:** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ పద్మావతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతి తల్లి, తల్లిపాల యొక్క విశిష్ట గురించి తెలుసుకోవాలని అన్నారు. మూడ నమ్మకాలు విడనాడి బిడ్డలకు ముర్రుపాలు ఇవ్వాలని తద్వారా వారిలో వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందని చెప్పారు. బిడ్డలు కూడా ఆరోగ్యకరంగా ఉంటారని ఆమె చెప్పారు. ప్రతి తల్లి బిడ్డకు ఖచ్చితంగా 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని అలా ఇస్తే బిడ్డ పరిపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. అయితే ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో ఎంతో శుభ్రంగా ఉండాలని ఆమె సూచించారు. కొంతమంది తల్లులు అందం తగ్గిపోతుందని బిడ్డలకు పాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దాని వల్ల వారి జీవితానికి ఎంతో ప్రమాదం అని ఆమె హెచ్చరించారు. డాక్టర్లు, అంగన్‌వాడీ కార్యకర్తల సూచనలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, సమాజానికి ఆరోగ్యంతమైన బిడ్డల్ని అందించాలని ఆమె కోరారు. ఈకార క్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకమ్మ, కుసుమ, ఎఎన్‌ఎం మల్లికా, కామేశ్వరీ, ఆశావర్కర్లు దివ్య, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు మాజీ ఉపసర్పంచ్ మృతి



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎయంసి డైరెక్టర్ బుర్రి రామకృష్ణ (52) శుక్రవారం రాత్రి అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు, పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రామకృష్ణ అంత్యక్రియలలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుతో పాటు వైసిపి, టిడిపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 120 మంది వృద్దులకు దుప్పట్లుపంపిణీ



**సంగం ఆగష్టు 6 ప్రభాతవార్త:** సహారా ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆద్వర్యంలో సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో వృద్దులకు,వికలాంగులకు,వితంతువులకు 120 మందికి దుప్పట్లు పంపిణి చేశారు. దివంగత పుచ్చపల్లి రాధాకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు సతీష్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు సొసైటీ అద్యక్షులు యజ్ఞానిభాషా తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల కో ఆప్షన్ మెంబర్ మనూ ్స ర్,ఉపసర్పంచ్ నరేష్ ,సొసైటీ అద్యక్షులు యజ్ఞాని భాషా,రంతుల్లా,సలాం పాల్గొన్నారు.ఈ సంద్బంగా అతిధులు మాట్లాడుతు సొసైటీ అద్యక్షులు యజ్ఞానిభాషా ఈ సంస్దను స్దాపించి ఎంతో మంది నిరుపేదలకు సేవచేస్తున్నారని అన్నారు.అనంతరం యజ్ఞానిభాషా మాట్లాడుతు సహారా ఎడు ్యకేషనల్ అండర్ రూరల్ డవలప్‌మెంట్‌కి సహాయసహాకారాలు అందిస్తున్న దాతలందరికి ఆయన ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాలేపాటి



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బోగోలు మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎయంసి డైరెక్టర్ బుర్రి రామకృష్ణ కుటుంబ సభ్యుల్ని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం పరామర్శించారు. రామకృష్ణ అకాల మృతిని పార్టీ నేతల ద్వారా సమాచారం అందుకున్న ఆయన రామకృష్ణ నివాసానికి విచ్చేసి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రామకృష్ణతో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారికి మనోధైర్యాన్ని భగవంతుడు కల్పించాలని రామకృష్ణకు ఆత్మశాంతి కల్గించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నేత బీద గిరిధర్, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు మాలేపాటి నాగేశ్వరరావు, ఎల్.సుధీర్‌బాబు, పార్టీ నాయకులు పైడి హర్ష, పిచ్చయ్య, సనగిరి వెంకట్రావు, ఆవుల సురేష్, సమాధి శ్రీనివాస యాదవ్, తదితరులు వున్నారు.

## విద్యుత్ షాక్‌తో చేపలను చంపడం అన్యాయం



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** సైదాపురం మండలం ఊటుకూరులో గిరిజనులకు జీవనాధారమైన చేపల చెరువులో విద్యుత్ షాక్‌తో చేపలను చంపడం రాక్షసతత్వాన్ని తలపిస్తుందని ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు విమర్శించారు. బోగోలులో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ గిరిజనులు తమతో అణిగిమని వుండకపోవడంతో వారి జీవనభృతిపై కొందరు పనిగట్టుకొని దెబ్బతీశారని విమర్శించారు. ఈ సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా వుందని ఇటువంటివి పునరావృతం కాకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము జిల్లా వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## చంటి బిడ్డలకు ముర్రుపాలు టీకాతో సమానం




**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** చంటి బిడ్డలకు తల్లి ముర్రిపాలు టీకాతో సమానమని విశ్వనాధరావుపేట సర్పంచ్ గండూరు మంజుల చెప్పారు. విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం అంగన్‌వాడీ 2వ సెంటర్ నందు శనివారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తల్లిపాల విశిష్టతని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శి సెలీనా, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళను అనాధ ఆశ్రమానికి అప్పగింత



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీకి శనివారం ప్రకాశం జిల్లా కొరిసపాడు మండల ఏరియాలో మతిస్థిమితం లేని 35 సంవత్స రాల మహిళ, ఆమెతో పాటు ఆరు రోజుల పసికందుని ఒంగోలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, అద్దంకి పోలీసులు అప్ప జెప్పారు. ఈ సందర్భ ంగా ఎడ్యు కేషనల్ సొసైటీ డైరెక్టర్ సింహాద్రిరావు మాట్లాడుతూ నిరాదారణకు గురై మతిస్థిమితం లేని తల్లి, బిడ్డకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆశ్రయం కల్పిస్తామన్నారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగివుండాలి



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి వుండి స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమర యోధులు గురించి తెలుసుకోవాలని గౌరవరం సర్పంచ్ దేవరపల్లి రాధిక తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామ సచివాలయంలో శనివారం ఆజాదీకా అమృత మహోత్స వంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్రం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ దేవరపల్లి రాధిక మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మన జాతీయ జెండాని ప్రతి ఇంటి మీద ఎగురవేసి అందరూ దేశభక్తిని చాటాలన్నారు. పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పిల్లలకు వ్యాక్సి నేషన్ చేశారు. తల్లిపాల వారోత్స వాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురే శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రవిచంద్రకుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్యశాలలపై ఉన్న నిబంధనలు సడలించాలి



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కావలి పట్టణం లాంటి చిన్నచిన్న ప్రాంతాలలో వున్న ప్రైవేట్ వైద్యశాలలపై నిబంధనలను సడలించాలని ఐయంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని ముసునూరు ఐయంఎ సమావేశ మందిరానికి శనివారం ఐయంఎ రాష్ట్ర కమిటీ బృందం విచ్చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐయంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరాజు మాట్లాడారు. చిన్నచిన్న పట్టణాలలో ప్రైవేట్ వైద్యశాలలపై వున్న ఆంక్షల్ని తొలగించాలన్న డిమాండ్‌తో తాము రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నామన్నారు. నిబంధనలు సడలిస్తే పేద ప్రజలకు ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం అందే అవకాశాలు వుంటాయన్నారు. అప్పుడే వైద్యులు నిర్భయంగా వైద్యం అందిస్తారన్నారు. అందుచేత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రైవేట్ వైద్యశాలలపై ఆంక్షల్ని సడలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐయంఎ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రబోస్, డాక్టర్ నందకిషోర్, జిల్లా ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసతేజ, కావలి పట్టణ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు డాక్టర్ నళినిపద్మ, కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వి.వి.సుబ్బారావు, డాక్టర్ నల్లూరు రవికుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ గోపి, డాక్టర్ నాగమణి, డాక్టర్ సుధీర్, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐయంఎ రాష్ట్ర బాధ్యుల్ని ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి పరచాలి



**ఉలవపాడు, ఆగస్టు6, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.శనివారంస్థానిక వైద ్యశాలలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న పాతభవనాన్ని రాబోయే వరా ్షకాలంలో పడిపోయే ప్రమాదం ఉన్నందున ఎవరికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు పాతభవనాన్ని కూల్చేందుకు కమీషనర్‌కి ప్రతిపాధనలు పంపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఉన్న చిల్లచెట్లను ఉపాధిహామీ పనుల ద్వారా తొలగించాలని సూచించారు.వైద్యశాలలో డాక్టర్ల కొరత ఉందని ప్రస్తుతం 30పడకల ఆసుపత్రి అయినందున 8మంది వైద్యులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ప్రభుత్వం పిలుపు మేరకు ఈ నెల 13నుంచి 15వరకు జాతీయ జెండాను ఎగరవేయాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం బాలింతలకు బేబీకిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.బ్రహ్మయ్య,సుధాకర్ రెడ్డి,సర్పంచ్ నాగలక్ష్మి,ఎంపిడివో చెంచమ్మ,ఈవో విజయమ్మ,వైద్యాధికారి సతీష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొడవలూరు మండల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు



**కొడవలూరు ఆగష్టు 5 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ నందు ప్రపంచ తల్లిపాల వారోత్స వాల కార్యక్రమం శనివారం అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, కొడవలూరు ప్రధమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రామకృష్ణ పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గూరించి తెలియజేశారు, అనంతరం డాక్టర్ రామక్రిష్ణ మాట్లాడుతూ గర్భవతులుగా ఉన్నప్పుడు తల్లి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. తదుపరి మండలంలో ఇదే కార్యక్రమాని తలమంచి గ్రామంలోని సచివాలయం-2, యల్లాయపాలెం సెక్టార్ పరిధిలో ఉన్న కొత్తవంగల్లు సచివాలయం -2 అంగన్వాడి కెంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ తల్లి గర్భం దాల్చినపుడునుంచి బిడ్డ పెరిగేంత వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు గ్రామ కార్యదర్శి రాధకృష్ణ, అంగన్వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, కొడవలూరు, కొత్త వంగల్లు ,తలమంచి సచివాలయ పరిధిలోని అంగన్ వాడి కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు, అశా కార్యకర్తలు, మహిళా పోలీస్‌లు, తదితరులు పాల్గోన్నారు.

## తల్లిపాలలో బలవర్ధకమైన పోషకాలు



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించడం వలన ఆ చిన్నారిలో రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుందని గ్రామ సర్పంచ్ విజయమ్మ తెలిపారు. కోవూరులోని జంగం వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్స వాలపై అంగన్‌వాడీ సెక్టార్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని అంగన్‌వాఈ కేం ద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని మరింత రెట్టింపు చేశారన్నారు. గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా ఈ పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు మధ్యాహ్న వేళ పౌష్టికాహారం అందజేస్తున్నారని, దానిని వారు స్వయంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె పలువురు తల్లులను, గర్భవతులను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మీకు అన్ని సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భవతులు, బాలింతలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్న గర్భవతులు తప్పనిసరిగా బలవర్ధకమైన పోషకాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నెల్లూరు మాగుంటలేఔట్‌లోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో వివిధ పదకాలక సంబంధించి లబ్దిదారులకు రుణాలు పంపిణీ చేసే కార్యక్రమం శనివారం జరిగింది. ఎఫ్ఎస్ఎంఈ వ్యవస్థాపక అధ్యక్షులు ఆరణి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (ఏపీకేరెడ్డి), బ్యాంక్ ఏజీఎం జోగారావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీకేరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు..రాష్ట్రానికి పరిశ్రమలు తెప్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చొరవతో నెల్లూరుజిల్లా భవిష్యత్తులో పరిశ్రమల ఖిల్లా కాబోదుందన్న ఆయన కృష్ణపట్నం పోర్టు-రామాయపట్నం పోర్టులతో పాటు ఆత్మకూరు నియోజకవర్గలోని నారంపేట, నెల్లూరురూరల్ పరిధిలోని ఆమంచర్ల, కోవూరు నియోజకవర్గాలలోని ఇఫ్కోసెటజ్‌లు ఉపాధి అవకాశాలకు కీలకం కానున్నాయన్నారు. కృష్ణపట్నం పోర్టుకు చెందిన 12 వేల ఎకరాల్లో 10 వేల పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం వుందన్న ఏపీకేరెడ్డి అలాగే నారంపేటలోని 173 ఎకరాల్లో 300 చిన్న తరహా పరిశ్రమలు రానున్నాయన్నారు. ఇక ఆమంచర్లలో 562 ఎకరాలు వుంటే అక్కడ ఏర్పాటుచేయబోయే 233 పరిశ్రమలతో 3 వేలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించాల్సి వుందన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంక్ అధికారులతో కలిసి 22 మంది సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల లబ్దిదారులకు రూ. 67 కోట్ల విలువైన రుణపత్రాలను అందజేశారు.

## గురుకులంలో సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన



**నెల్లూరుటౌన్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను ప్రదర్శన శనివారం నెల్లూరునగర పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల(మైనార్టీ బాలురు)పాఠశాల నందు ప్రిన్సిపాల్ టి.కామేశ్వరీ ఆద్వర్యంలో శనివారం జరిగింది.అమృత్‌కి మహోత్స వం సంధర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనలో వివిధ నేతల చిత్రాలను చూపిస్తూ విద్యార్థులకు పరిచయ కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ విద్యార్ధులందరూ నివాళులు అర్పించారు.ఈసంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగపుణ్యమే నేటి ఫలితాలను మనం అనుభవిస్తున్నామన్నారు.త్యాగధనులను నిత్యం స్మరించుకుంటూ ఆదర్శ మార్గంలో ముందుకు నడవాలని కొనియాడారు.ఈకార్యక్రమంల విద్యార్థులు,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయంలో 'బొల్లినేని' పూజలు



**వింజమూరు,ఆగస్ట్6,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి ఆలయంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు , జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్ లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ముందుగా ఆలయ నిర్వహణా కమిటీ సభ్యులు బొల్లినేని రామారావుకు, చెంచలబాబు యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాజీఎమ్మెల్యే బొల్లినేని మాట్లాడుతూ గంగమ్మతల్లి ఆలయం ఎంతో సర్వాంగసుందరంగా నిర్వాహకులు నిర్మాణం చేపట్టారని, గంగమ్మతల్లి ఆశీస్సు లు వింజమూరు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు .ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని , మాజీ జడ్పీ చైర్మెన్ చెంచలబాబుయాదవ్‌లకు దేవుని ఆశీస్సు లు ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, కోడూరు నాగిరెడ్డి, బిజెపి నాయకులు దేగా మధుయాదవ్, దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్ర, దుత్తలూరు మాజీ జడ్పీటిసిసభ్యులు పాముల సుబ్బరాయుడు, నాయకులు బైనబోయిన వెంకటేశ్వర్లు, గడ్డం రమణయ్య, గుండ్లపల్లి రమణయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు .

## మాదిగ పల్లెల్లో బిజెపిని అడుగు పెట్టనీయం



**వింజమూరు, ఆగస్ట్6,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి నేడు నిర్లక్ష్యం చేస్తున్న బిజెపి పార్టీని వర్గీకరణ చేపట్టకుండా మాదిగ పల్లెల్లో అడుగుపెట్టనీయమని కొండాపురం ఎంఎస్‌పి నాయకులు కందికట్టు కిషోర్‌మాదిగ పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట 5వరోజు నియోజకవర్గస్థాయి నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్‌పి జిల్లా నాయకుడు పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగల లక్ష్యం వర్గీకరణ సాధనేనన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ వర్గీకరణ అంశంపై అలుపెరుగని పోరాటం చేస్తూ దేశంలోని ప్రధాన పార్టీలకు విన్నవించారన్నారు . గతంలో ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తాము అధికారంలోకి వస్తే మాదిగల చిరకాల వాంచ అయిన వర్గీకరణను చేసి మాదిగల పక్షపాతిగా నిలుస్తుందని పేర్కొని నేడు దాటవేసే ధోరణిలో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. జులై 3న విజయసంకల్ప సభలో నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలపై దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెల తిరుమలేశ్, న ందిపోగు వెంగళరావ్, అమ్మనబ్రోలు లాజర్, గంగపట్ల జ్ఞానకుమార్, తప్పెట కొండలరావ్, అంకి గురుమూర్తి, అంకి రమేష్, రాజా, తప్పిటి అంకయ్య, అంకి వెంగబాబు, అంకి సుధీర్, అమ్మన్నబ్రోలు రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**వింజమూరు,ఆగస్ట్6,ప్రభాతవార్త:** దేశంలోని ప్రతి ఒక్కరూ మువ్వన్నెల జెండాను ఇంటిపై ఎగురవేసి దేశభక్తిని చాటాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి కోరారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం త్యాగం చేసిన దేశభక్తులను , దేశ నాయకుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. స్వతంత్ర సమరయోధులు , తాగ్యమూర్తులను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన సన్మార్గాన నడవాలన్నారు. స్వతంత్రం అనంతరం పురోగతి, భవిష్యత్తు , అభివృద్ధి, ప్రణాళికలు తదితర అంశాలపై గత సంవత్స ర కాలం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు .హర్‌ఘర్ ముఖ్య ఉద్దేశం ప్రజల్లో దేశభక్తిని , దేశ సమగ్రతను పెంపొందించేలా చైతన్యపరచడమేనన్నారు. ఆగస్టు 9నుండి11వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో , పట్టణాల్లో ఉన్న స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను కడిగి పరిశుభ్రపరచి బిజెపి ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. 11నుండి 13వ తేదీ వరకుగ్రామ, నగర సంకీర్తన ర్యాలీలు, దేశభక్తితోకూడిన కళావిన్యాసాలు జరపాలన్నారు. అందులో భాగంగా రఘుపతిరాఘవరాజారాం, వందేమాతరం కీర్తనలను పాడాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దేగా మధు, బిజెపి నాయకులు కొమ్మి శ్రీనివాసులునాయుడు, మెంటా రమేష్, ఎం.ఉమామహేశ్వర్‌రావ్, ఎల్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ కీర్తిని ప్రతిబింబించేలా ఫోటో ప్రదర్శన





**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త** ఆజాదీ కా అమృత్ మహోత్సవాలలో భాగంగా విద్యాశాఖ-సమాచార పౌరసంబంధాలశాఖ ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శన భారతదేశ కీర్తిని ప్రతిబింబించేలా వుందని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలలో భాగంగా ఆరవరోజైన శనివారం నెల్లూరులోని శ్రీవెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో విద్యాశాఖ-సమాచార పౌరసంబంధాలశాఖ ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఛాయాచిత్రాలు, స్వాతంత్ర్య ఉద్యమ ఛారిత్రక ఘట్టాలు, ఛారిత్రక కట్టడాలకు సంబందించి ఏర్పాటుచేసిన ఛాయా చిత్రప్రదర్శన వల్ల ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తి పెంపొందుతాయన్నారు. స్వతంత్ర్య ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన జాతీయ నాయకుల ఘనతను, దేశకీర్తిని చాటిచెప్పేలా ఏర్పాటుచేసిన ఛాయా చిత్ర ప్రదర్శన నేటి సమాజానికి, ప్రత్యేకించి నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనను తిలకించి స్వాతంత్ర్య ఉద్యమ చారిత్రక ఘట్టాలను తెలుసుకోవాలని చక్రధర్‌బాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జాతీయ నాయకుల సేవలను, స్వతంత్ర్యోద్యమంలో వారి పోరాటపటిమనను, భారతదేశ కీర్తిని ప్రతిబింబించే ఇటువంటి ఫోటో ప్రదర్శన నేటి సమాజానికి ఎంతో ఉపయుక్తమన్నారు. జిల్లా నుండి ఎంతోమంది స్వతంత్ర్యోదమ్యంలో పాలుపంచుకోవడం జరిగిందన్న కలెక్టర్ యువత వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటుచేసిన విద్యాశాఖ-సమాచార పౌరసంబంధాలశాఖ అధికారులను, సిబ్బందిని సన్మానించి మెమెంటోలు అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈఓ వాణి, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఉషారాణి, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.






## ఇస్కపల్లిలో రెండు ఆటోలు ఢీకొని పలువురికి గాయాలు

**అల్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి వద్ద రెండు ఆటోలు ఢీకొని శనివారం పలువురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఉదయాన్నే కూలి పనుల నిమిత్తం ఇస్కపల్లి నుండి ఆటోలో బయలుదేరిన కూలీలు ఎదురుగా వస్తున్న ఆటోని ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. వారిని ప్రథమ చికిత్స కోసం అల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## జిల్లాపరిషత్‌లో ఉచిత డెంటల్ చెకప్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్మైల్ డెంటల్ హాస్పిటల్ వారు శనివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో ఉచిత డెంటల్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్మైల్ డెంటల్ హాస్పిటల్ వైద్యులు జెడ్పీలోని అధికారులు, ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా స్మైల్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ అనిత, హాస్పిటల్ మేనేజర్ ఎస్‌కె.హుమయూన్‌లకు జిల్లాపరిషత్ సీఈఓ వాణి, షాలెట్, లక్కాకుల పెంచలయ్య, అనిల్, భీమ్‌రెడ్డి, ఎస్‌కె.షకీర్‌అహ్మద్‌లు పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి సహకరించిన జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ-జెడ్పీ సీఈఓ వాణిలకు పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులైన లక్కాకుల పెంచలయ్య-భోగ్యం వెంకట రమేష్‌బాబులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దోమల నివారణే ధ్యేయం



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యాశాధికారి ఎం.పెంచలయ్య దోమల నివారణే మన ధ్యేయమనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెంచలయ్య పాత్రికేయులతో మాట్లాడుతూ కీటక జనిత సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు, బోద వ్యాధి మొదలగు రోగాలు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలను గురించి వివరించారు. ప్రజల్లో వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి ఈ.హుస్సేనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, ఆంజనేయులువర్మ, ఖాదర్‌బాషా, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లను బర్తరఫ్ చేయాలి



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** సభ్య సమాజం సిగ్గుపడేలా నగ్నంగా వికృత చేష్టలకు పాల్పడిన ఎంపి గోరంట్ల.మాదవ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని తెలుగుయువత, టీఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగుమహిళ విభాగ పార్లమెంటు అధ్యక్షుడు కాకర్ల.తిరుమలనాయుడు, షేక్.అమ్రుల్లా, పనబాక.భూలక్ష్మిలు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని స్థానిక వీఆర్సీ కూడలిలో ఎంపీ గోరంట్ల.మాదవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ఎన్టీఆర్, పివి.నరసింహరావు, బాలయోగి, ముప్పవరపు.వెంకయ్యానాయుడులు జాతీయ స్థాయిలో ఇనుమడింప చేస్తే గోరంట్ల నవ్వులపాలు చేశాడని మండిపడ్డారు. చేసేవన్నీ కామలీలలు, దొరికితే నెట్టేది మాత్రం కమ్మవారి మీదనా అని ఇదెక్కడి న్యాయం గోరంట్ల ఏ కమ్మ వాళ్ళు చెప్పారు ఇలా చేయమని ప్రశ్నించారు. మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తుంటే మహిళా హోంమంత్రి తానేటి.వనిత, మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి.పద్మలు ఏమైపోయారన్నారు. ఇలాంటి విషయాల్లో వైసీపీ నేతలకు సడలింపులు ఉంటాయని నిలదీశారు. లేదా వారికి మినహాయింపు ఇచ్చారాన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు రాష్ట్రంలో అధికమయ్యాయని ప్రజలు గగ్గోలు పెడుతుంటే బాధ్యతాయుతంగా పదవిలో ఉన్న ఎంపీ యువతకు ఇచ్చే సందేశం ఇదేనాని అన్నారు. దేశం మొత్తం నవ్వుకున్నా, రాష్ట్రం అంతా సిగ్గు పడుతున్నా మహిళా పక్షపాతి ప్రభుత్వంగా చెప్పుకునే వైసీపీ గోరంట్ల.మాదవ్‌ను ఇంకా సస్పెండ్ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు వేణు, హజరత్‌కుమార్‌శెట్టి, తోట.సునీల్, అనిల్, సుమన్, దేవా, అక్తర్, నవీన్, సంతోష్, రఫి, జి.కార్తీక్, వసీం, రమేష్, నరేష్, కొమారి.విజయమ్మ, కప్పిర.రేవతి, శ్రీదేవి, సుశీలమ్మ, వనజారెడ్డి, ప్రమీలమ్మ, దుర్గంపాటి.పద్మజ, మల్లిక, లత, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తులపై జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలి



**బిట్రగుంట, ఆగస్టు6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పాలు,పాలవుత్పత్తులు పాకింగ్‌చేసిన ఆహర ఉత్పత్తులపై విదించిన జిఎస్‌టి పన్నుని తక్షణమే ఉపసంహరించుకోవాలని మండల సి.పి.ఎం కమిటి డిమాండ్ చేసింది.మండల తహసిల్‌దార్ కార్యాలయం ఎదుట శనివారం ఈమేరకు జి.ఎస్.టి ఆహర ఉత్పత్తులపై తద్దుచేయాలని నిరసన నిర్వహించారు.అనంతరండిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్‌దార్ లక్ష్మీనారాయణకు అందజేశారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎం మండల కార్యాదర్శి తుమ్మల.వెంకయ్య,మండల సి.ఐ.టి.యు కార్యదర్శి చల్లానరహరి,సి.పి.ఎం నేతలు పాల్గొన్నారు.

## ఆనకట్ట వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు




**సంగం ఆగస్టు 6 ప్రభాతవార్త** ఈనెల 9 వ తేది నుండి జరగబోయే రొట్టెల పండుగ నేపద్యంలో సంగం పెన్నానదిని తహసిల్దారు జయవర్ధన్ సందర్శించారు. యాత్రికులు ఆనకట్ట వద్దకు ఎక్కువగా రావచ్చునన్న ఆలోచనతోఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.నదిలో దిగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.రొట్టెల పండుగ యాత్రికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్,పోలీస్ పంచాయితీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## కమీషనర్‌ని సన్మానించిన వైస్ చైర్మన్



**బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నూతన కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ని వైస్ చైర్మెన్ షేక్ షాహుల్,కౌన్సిలర్ శివకుమార్‌రెడ్డి ,ఆయనకు శాలువాకప్పి పూలమాలలు వేసి స్వాగతించారు. నూతనంగా బాద్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.కమీషనర్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.నగరాభివృద్దికి శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని అన్నారు.

## సంక్షేమానికి నిర్వచనం వైసిపి ప్రభుత్వం



**విడవలూరు ఆగష్టు 6 ప్రభాతవార్త** విడవలూరు మండలం దంపూరు గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అందిస్తున్న సంక్షేమపథకాలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సంక్షేమం అనే పధనాకి నిర్వచనం చెప్పిన ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు.రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా గిరిజనకాలనీలో మంజూరు అయి అసంపూర్తిగా ఉన్న వాటర్ ట్యాంకు పునరుద్దించిన సందర్భంగా ఆ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ,ఎంపిడిఓ చిరంజీవి, మండల పార్టీ కన్వీనర్ బెజవాడ గోవర్దన్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, నవీన్‌రెడ్డి, అచ్యుత్‌రెడ్డి, వైసిపి నాయకులు,కార్యకర్తలు ,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో సహస్రదీపాలంకరణ



**బిట్రగుంట,ఆగస్టు6,ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్తానంలో శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామికి శ్రావణమాసం సందర్భంగా సహస్రదీపాలంకరణ నిర్వహించారు.ఈసందర్భంగా ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు.శ్రావణ శనివారం సందర్భంగా దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.

## కలెక్టర్‌కు లేఖ రాసిన సోమిరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ పార్కింగ్ ప్రదేశంలో విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన రావులపల్లి మురళీకృష్ణ కుటుంబానికి రూ. 25 లక్షల రూపాయల పరిహారం ఇప్పించాలని..తన పరిధికి మించి నడిరోడ్డుపై సెటిల్‌మెంట్‌కు పాల్పడ్డ ముత్తుకూరు ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీమంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖ వ్రాశారు. గురువారం ముత్తుకూరు మండలం పంటపాలెం సమీపంలోని సౌత్ఇండియా పామాయిల్ ఫ్యాక్టరీ పార్కింగ్ ప్రదేశంలో విద్యుత్‌తీగలు తగిలి పొదలకూరు మండలం కనుపర్తికి చెందిన లారీడ్రైవర్ మురళీకృష్ణ మృతిచెందడం జరిగిందని ఆ లేఖలో పేర్కొన్న సోమిరెడ్డి జరిగిన ఘనటపై కేసు నమోదు చేసి దర్యాప్తు చెయ్యాల్సిన స్థానిక ఎస్ఐ శివకృష్ణారెడ్డి పామాయిల్ కంపెనీ తరపున మాట్లాడుతూ నడిరోడ్డుపైనే మధ్యస్థానికి పూనుకున్నారన్నారు. మురళీకృష్ణది పేద కుటుంబమని ప్రాదేయపడ్డ సాటి డ్రైవర్‌లపై ఆయన విరుచుకుపడడం మీడియాలో సైతం వచ్చిందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి ఎస్ఐపై చర్య తీసుకోవడంతోపాటు బాధిత కుటుంబానికి రూ.25లక్షలు పరిహారం యిప్పించాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆలేఖలో కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## దావులూరి కొండమ్మ మృతి పట్ల మాలేపాటి నివాళులు



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్ తల్లి దావులూరి కొండమ్మ శనివారం స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో కావలి అరుంధతీయవాడలో వున్న వారి నివాసానికి వెళ్లారు. కొండమ్మ భౌతికకాయంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చారు. మాలేపాటి వెంట టిడిపి రాష్ట్ర నేతలు కుందుర్తి కిరణ్‌కుమార్, బాలగురుస్వామి, తటవర్తి వాసు, అల్లూరు మండల టిడిపి నేత బీద గిరధర్, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, మన్నవ రవిచంద్ర, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, సింగమనేని హరిబాబు, మంచాల ప్రసాద్, గొట్టిపాటి రాము, లింగం మాల్యాద్రి, కోవూరు వెంకట నారాయణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమీషన్ డైరెక్టర్‌తో అధికారుల భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త** నెల్లూరుకు శనివారం విచ్చేసిన జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ డైరెక్టర్ డా.సునీల్‌కుమార్ బాబును జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆయనకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, ఎస్పీ విజయారావులు జిల్లాకు సంబందించిన పలు విషయాలపై ఆయనతో చర్చించారు. కాగా నెల్లూరు రూరల్ మండలంలో ఇటీవల అనుమానస్పదం స్దితిలో మరణించిన నారాయణ మృతిపై విచారణ జరిపేందుకు డా.సునీల్‌కుమార్ బాబు జిల్లాకు రావడం గమనార్హం.

## ఉలవపాడు విద్యార్థికి బంగారు పతకం



**ఉలవపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త** ఉలవపాడుకు చెందిన చక్రవర్తుల సుధావల్లికి డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బంగారు పతకాన్ని బహూకరించింది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవం సుధా వాల్లికి తెలంగాణ గవర్నర్ తమిళసై ఈ అవార్డును ప్రధానం చేశారు. యూనివర్సిటీ 2018లో నిర్వహించిన ఎంఏ తెలుగు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు సుధావల్లకి ఈ అవార్డు దక్కింది. కరోనా ప్రభావం వల్ల 2018 నుంచి ఇప్పటి వరకు యూనివర్సిటీ స్నాతకోత్సవం నిర్వహించలేదు సుధావల్లి తండ్రి ఉలవపాడులోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు సుధావల్లి ఉలవపాడులోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివారు.

## ధర్మాన్ని కాపాడండి...ధర్మం మిమ్మల్ని రక్షిస్తుంది



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** ధర్మాన్ని కాపాడండి, ధర్మం మిమ్మల్ని రక్షిస్తుంది, చట్టాన్ని గౌరవించండి, న్యాయాన్ని రక్షించాలని కావలి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ పిలుపునిచ్చారు. ఎపి స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి వారి ఆదేశాల మేరకు శనివారం కావలి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని న్యాయమూర్తి శోభ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ స్మారక చిహ్నాంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. కావలి కోర్టు ఆవరణ నుంచి ఉదయగిరి బ్రిడ్జి వరకు జాతీయ రహదారిపై ఈ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ పరిధిలోని గ్రామాలకు 20 లక్షలు మంజూరు



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త** సచివాలయ పరిధిలోని గ్రామాలలో మౌలిక వసతుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 20 లక్షల రూపాయలు కేటాయించడం చాలా సంతోషమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేసి పథకాలు అందుతున్నాయా లేదా, సమస్యలు వుంటే తెలియజేయాలని ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సచివాలయ పరిధిలోని గ్రామాలకు 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులు, ఎమ్మెల్యే నిధులతో గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిలో కనీసం 50 వేల నుండి 5 లక్షల రూపాయల వరకు లబ్ది పొంది వున్నారన్నారు. తాళ్ళపాళెం పంచాయతీలో కరెంటు స్తంభాలు తుప్పుపట్టి పడిపోయే పరిస్థితిలో వుండటం, విద్యుత్ వైర్లు క్రిందకు వేలాడుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఇళ్ళు నిర్మించుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల ఆదరణ చూస్తుంటే మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు,తాళ్ళపాళెం సర్పంచ్ కటికాల సురేష్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నాయకులు సన్నిబోయిన ప్రసాద్, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

## లారీని ఢీకొని వ్యక్తి మృతి

**బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం ముంబాయిరహదారిలో ని దామరమడుగు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఒవ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు ఆగివున్న లారీని మోటార్‌బైకు వెనుక వైపు ఢీకొనగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కాగులుపాడుకి చెందిన సాయిచరణ్ నెల్లూరు నుండి ఇంటికి వస్తున్న క్రమంలో ఆగివున్న లారీని ఢీకొనడంతో ఆయనను వెంటనే స్దానికులు 108 అంబులెన్స్‌లో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అయితే ఆయన మార్గమద్యలోనే మృతి చెందినట్లు తెలిసింది.సాయి చరణ్ కావలిలోని ఒ ప్రవేటు మందుల కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

**చేజర్ల, ఆగస్ట్6, ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని హెల్త్ సూపర్‌వైజర్ సుప్రజ పేర్కొన్నారు. శనివారం ఆదూరుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. వివిధరకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. చీర, జాకెట్టులను సమర్పించారు. గొల్లపల్లిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఆదూరుపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు తలపల పాపమ్మ, పుచ్చకట్ల కృష్ణవేణి, బిల్లు లావణ్య, ఆరోగ్య కార్యకర్త నీరజ, ఆశకార్యకర్త కుమారి , తల్లులు పాల్గొన్నారు.